గురు వారం
16-11-2023
సంపుటి - 08,
సంచిక - 389
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు వార్త పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## నాటి నుంచి నేటి దాకా కాంగ్రెస్ పార్టీనే తెలంగాణకు శత్రువు

### ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాలేదు

- పంచాయితీలు, ఝూటా వాగ్దానాలు, ఆరోపణలు, అభాండాలు.. ఒక పిచ్చిపిచ్చిగా గడబిడ
- ఏయే దేశాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియ పరిణితి చెందిందో ఆ దేశాలు అభివృద్ధిలో
- బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



బోధన్,నవంబర్15(సమసమాజం): నాటి నుంచి నేటి దాకా తెలంగాణకు శత్రువు కాంగ్రెస్ పార్టీనే అని ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. బోధన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. మూడోసారి అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తున్నాం. ఈ దేశంలో ఇంకా కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాలేదు. ఇంకా కూడా కులం, మతం పేరిట కొట్లాటలు, పంచాయితీలు, ఝూటా వాగ్దానాలు, ఆరోపణలు, అభాండాలు.. ఒక పిచ్చిపిచ్చిగా గడబిడి జరుగుతుంది. దీనికి కారణం ఏంటంటే ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాకపోవడం. ఏయే దేశాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియ పరిణితి చెందిందో ఆ దేశాలు అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నాయి. మనం కూడా అలా బాగుపడాల్సిన అవసరం ఉంది అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రతి ఎన్నికలో ప్రతి పార్టీకో మనిషి నిలబడుతారు. బీఆర్ఎస్ తరపున షకీల్ బాయ్ నిలబడ్డాడు. కాంగ్రెస్ తరపున ఒకాయన నిలబడ్డాడు. బీజేపీకి కూడా ఒకరు ఉంటారు. ఇండిపెండెంట్ ఒకరిద్దరు ఉండొచ్చు. ఈ అభ్యర్థుల గురించి ఆలోచన చేయాలి. మంచి చెడ్డవారు ఎవరు అని ఆలోచన చేయాలి. అభ్యర్థుల వెనుక ఉండే పార్టీల గురించి ఆలోచన చేయాలి. ఇక్కడ ఏ ఎమ్మెల్యే గెలిస్తే అక్కడ ఆ గవర్నమెంట్ ఏర్పడతుంది. మంచి గవర్నమెంట్ రాకపోతే ఐదేండ్లు ఏం చేయలేం. లేనిపోని ఇబ్బందులు వస్తాయి. ఏ పార్టీకి అధికారం ఇస్తే ప్రజల గురించి ఆలోచించారని ఆలోచించి ఓటేయాలి. ప్రజలు గెలవనంత వరకు దేశం అనుకున్నంత ముందుకు పోదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల హక్కులు, నీళ్లు, నిధుల కోసం. కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లు అధికారంలో ఉంది. మరి పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో, 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగిందో ఆలోచించాలి. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందెవరు..? తెలంగాణ మనది మనకు ఉండే. మంచి పంటలతోని,

4వ పేజీలో...

## బీజేపీ ప్రభుత్వం వైపే ప్రజల చూపు

ఛతీస్‌గఢ్, మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ



ఛతీస్‌గడ్,నవంబర్15(సమసమాజం): ఛతీస్‌గడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ప్రధాన పార్టీలన్నీ కూడా ప్రచారాలతో హోరెత్తిస్తున్నాయి. ఈ క్రమంలోనే బీజేపీ కూడా తన స్టార్ క్యాంపెయినర్లతో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తోంది. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రెండు రాష్ట్రాల్లో నిర్వహించిన ర్యాలీలకు విశేషమైన ప్రజాదరణ లభించింది. ఆయన తన ఎన్నికల ప్రచార అనుభవాలను ట్విట్టర్ ద్వారా ప్రజలతో పంచుకున్నారు. ఛత్తీస్‌గడ్ ఎన్నికల ప్రచారం గురించి ప్రస్తావిస్తూ.. 'ఈసారి ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో నా అనుభవాలు అద్భుతంగా, అపురూపంగా ఉన్నాయి. 'ఛత్తీస్‌గర్హియా – చాలా ఉత్తమమైనది'. కొత్త ఆశలు, కొత్త శక్తితో తమ రాష్ట్రాన్ని మరింత మెరుగ్గా, ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు ఛత్తీస్‌గడ్ ప్రజలు ఎంతగానో కష్టపడుతున్నారు. ఛత్తీస్‌గడ్‌ను దుష్పరిపాలన, అవినీతి బారి నుంచి ఎవరైనా విముక్తం చేయగలిగితే అది బీజేపీ మాత్రమేనని వారికి తెలుసు. బీజేపీ చేసింది, బీజేపీ మాత్రమే అభివృద్ధి చేస్తుంది' అని ప్రధాని మోదీ అన్నారు. ఛత్తీస్‌గడ్ రానున్న కొద్ది సంవత్సరాల్లో 25 ఏళ్లు పూర్తి చేసుకోనుంది. నేడు రాష్ట్రంలో తొలిసారిగా ఓటు వేయబోతున్న యువత ఛత్తీస్‌గడ్ సుభిక్షంగా ఉండాలని కలలు కంటూ ముందుకు

4వ పేజీలో...

## మూడోసారి సీఎం అయి కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారు

మంత్రి హరీశ్‌రావు



- రాష్ట్రంలో కరువుగానీ, కర్ఫ్యూలుగానీ లేవు
- సీఎం నేతృత్వంలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ మార్చాము
- ప్రజలు పోలింగ్ బూత్‌లలో ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలి

హైదరాబాద్,నవంబర్15(సమసమాజం): దక్షిణ భారతదేశంలో ఇంతవరకు ఎవరు కూడా ఒక రాష్ట్రానికి వరుసగా మూడోసారి సీఎం కాలేదని, కానీ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి మూడోసారి సీఎం అయ్యి చరిత్ర సృష్టిస్తారని మంత్రి హరీశ్‌రావు ఉన్నారు. బుధవారం మధ్యాహ్నం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో కరువుగానీ, కర్ఫ్యూలుగానీ లేవని, కాబట్టి ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించబోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. సీఎం నేతృత్వంలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ మార్చామని చెప్పారు.

4వ పేజీలో...

## ఇక ఎర్ర చందనం సాగు ఇక చట్టబద్ధం



న్యూఢిల్లీ, నవంబర్ 15(సమసమాజం): అంతర్జాతీయ మార్కెట్లో ఎర్రచందనానికి ఉన్న డిమాండ్ ఎంతో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదనుకుంట. అత్యంత విలువైన ఎర్రచందనం సాగు చేయడం ఇప్పటి వరకు చట్టవిరుద్ధం ఎందుకంటే నిషేధిత జాబితాలో ఉండటమే కారణం. అయితే ఎర్రచం దనం సాగు, ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు తొలగించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ప్రకటన చేశారు. ప్రభుత్వం ఎర్రచందనం సాగును సంక్లిష్ట వాణిజ్య పక్రియ నుంచి తొలగించినట్లు చెప్పారు. సాగు చేసి, ఎగుమతి చేసుకోవచ్చని..అంతేగాకుండా సాగుకు ప్రోత్సహాలు కూడా ఇస్తామని తెలిపారు. ఇటీవల స్విట్జర్లాండ్ లోని జెనీవాలో జరిగిన కన్వెన్షన్ ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఎర్రచందనం ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమలోని శేషాచలం అడవి ప్రాంతంలో దొరుకుతుంది. చిత్తూరు,నెల్లూరు,కడప

2వ పేజీలో...

## ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల కల్పన

### కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భర్తీ చేస్తాం

- శాసనసభ సమరంలో కాంగ్రెస్?కు పట్టం కట్టాలి
- కమీషన్లకు కక్కుర్తిపడి కేసీఆర్ కుటుంబం భారీ అవినీతి
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

నిర్మల్,నవంబర్15(సమసమాజం): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల వ్యవధిలోనే నిర్మల్ పట్టణ బృహత్ ప్రణాళిక(మాస్టర్ ప్లాన్)ను రద్దు చేయనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారమే లక్ష్యంగా రాష్ట్రంలో పాగా వేసేందుకు హస్తం పార్టీ ప్రణాళికలు రచిస్తూ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరైన రేవంత్.. అధికార బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు గుప్పిస్తూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర శాసనసభ సమరంలో కాంగ్రెస్?కు పట్టం కట్టాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. నిర్మల్



4వ పేజీలో...

## చెన్నూరుకు రూ.కోట్ల డబ్బు తరలిస్తున్నారు

ఈసీకి బాల్క సుమన్ ఫిర్యాదు



హైదరాబాద్,నవంబర్15(సమసమాజం): చెన్నూరు ఎమ్మెల్యే బాల్కా సుమన్.. వివేక్ పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ అందరినీ కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఈసీ ప్రతినిధి అబ్‌జర్వర్‌కు బుధవారం

4వ పేజీలో...

## భారీగా పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్, నవంబర్ 15(సమసమాజం): హైదరాబాద్ లో బంగారం, వెండి ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 110 పెరిగి రూ. 60, 600 గా నమోదయింది. అదే సమయంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 100 పెరిగి రూ. 55, 550కి చేరింది. ఇక వెండి ధరలు కూడా భారీగానే పెరుగుదల నమోదు అయ్యాయి. దీంతో కేజీ వెండి రూ. 600 పెరిగి రూ. 76, 000 గా నమోదు అయింది.



## కేసీఆర్ పోలీసులతో అభ్యర్థులను బెదిరిస్తున్నారు


- నామినేషన్లు ఉపసంహరించుకునేలా చేస్తున్నారు
- తెలంగాణకు బానిస బతుకులు, దోపిడి పాలన మిగిలింది
- రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబపాలనపై అసహ్యం ఏర్పడింది
- నిరంకుశపాలనను ప్రజలు అంతమొందించాలనుకుంటున్నారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



3వ పేజీలో...

## అమెరికాలో వేగంగా విస్తరిస్తున్న కొత్త కరోనా లక్షణాలు ఇవే.!

వాషింగ్టన్, నవంబర్ 15 (సమ సమాజం): ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి అమెరి కాలో మరోసారి వేగంగా విస్తరిస్తోంది. అత్యంత ప్రమాదకరమైన కరోనా వైరస్ కొత్త వేరియంట్ హెచ్‌వీ.1 అమెరికన్లను భయపెడుతోంది. యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ నుండి వచ్చిన డేటా ప్రకారం అక్టోబర్ 28తో ముగిసిన రెండు వారాల వ్యవధిలో కొత్తగా నిర్ధారణ అయిన కేసుల్లో 25.2 శాతం ఈ వేరియంట్ కారణమని తేల్చింది. గతంలో ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరించిన ఈజీ.5 అకా ఎరిస్ వేరియంట్ల కంటే ఈ హెచ్‌వీ.1



4వ పేజీలో...

## మధుయాష్కీ నివాసంలో అర్థరాత్రి ఐటీ సోదాలు

హైదరాబాద్, నవంబర్ 15(సమసమాజం): తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారం జోరందుకుంటోంది. ప్రధాన పార్టీలన్నీ ప్రచారంలో పూర్తిగా నిమగ్నమయ్యాయి. ఓవైపు అభ్యర్థులు ప్రచారంలో తీరిక లేకుండా ఉంటే.. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థుల ఇళ్లలో పోలీసులు, ఐటీ సోదాలు కలకలం రేపుతు న్నాయి. ఇటీవలే తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి ఇళ్లలో ఐటీ సోదాలు జరిగిన విషయం



4వ పేజీలో...

# కరెంట్ పై అర్థసత్యాలు !

(మొదటి పేజీ తరువాయి) కరెంట్ కావాలా ..కాంగ్రెస్ కావాలా అంటూ బిఆర్ఎస్ నేతు ప్రచారంలో ఎదురుదాడితో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ వస్తే అంధకారంలోకి వెళతామన్న భయాలు సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ వస్తే తెలంగాణ ఆగం అవుతుందన్న భయాలను రెచ్చగొడుతున్నారు. మొత్తంగా కాంగ్రెస్ భయం బిఆర్ఎస్‌ను వెన్నాడుతోంది. కరెంట్‌తో ప్రజల జీవితాలను మార్చామని చెబుతున్నారు. అయితే కరెంట్ కొనుగోళ్లపై మాత్రం మాట్లాడడం లేదు. ఎంత రేటుకు కొంటున్నారన్న వివరాలు ఇవ్వడం లేదు. దీంతో సహజంగానే అనుమానాలు వస్తున్నారు. దీనికితోడు కరెంట్ కావాలంటే బిఆర్ఎస్ అంటూ.. ఎన్నికల ప్రచారంలో ఊదరగొడుతున్నారు. రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంట్ చాలంటున్నారంటూ..ప్రజలను మోసం చేసే పనిలో ఉన్నారు. ఇదే విషయాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. సిఎం కెసిఆర్ సైతం ఇదే అంశాన్ని ప్రధానంగా ఎత్తి చూపుతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ విసిరిన సవాళ్లను పక్కన పెట్టి ఆత్మరోణలో పడ్డారు. నిజంగా 24 గంటల కరెంట్ ఇస్తున్నామని ఎక్కడా గట్టిగా చెప్పలేకపోతున్నారు. సబ్ స్టేష్లన్ల వారీగా లెక్కలు చెప్పాలన్న డిమాండ్÷–కు అధికార బిఆర్ఎస్ నుంచి సమాధానం లేదు. ఉచిత విద్యుత్ పేరుతో జరుగుతున్న దోపిడీని కాంగ్రెస్ ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. దీనిని ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. అందుకే రేవంత్ రెడ్డి కూడా ఎదురుదాడికి దిగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కల్వకుంట్ల కుటుంబం ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతాయని హెచ్చరిస్తున్నారు. లక్షలకోట్ల అవినీతిని కక్కిస్తామని, భూదోపిడీని బట్టబయలు చేస్తామని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ..కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ ఫ్యామిలీ కేటీఆర్, హరీష్ రావు, కవిత, సంతోష్‌ల కరెంట్ ఊడగొడుతం అన్నారు. కరెంట్‌కు కరెంట్‌తోనే సమాధానం చెప్పేలా రేవంత్ ప్రసంగాలు, ప్రచారాలు సాగుతున్నాయి. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్ష కోట్లు దిగమింగాడు. వెయ్యి ఎకరాల ఫార్మ్ హౌస్ కట్టుకున్నావని అంటూ రేవంత్ విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో పది ఎకరాల గడీని కట్టుకున్నాడు. ఇంటికో ఉద్యోగం అని ప్రజలను మోసం చేసి తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నాడు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు నెల ప్రారంభంలో జీతం ఇచ్చాము. 20వ తేదీ వచ్చినా జీతాలు ఇయ్యలేని దుస్థితికి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి తెచ్చాడు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత, ఎర్రబెల్లి దయాకర్‌రావు కరెంట్ తీసేస్తా. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే దొర దగ్గర బానిసలుగా పడిఉంటారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మీకోసం ప్రశ్నిస్తారు. హామీ ఇచ్చి తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. 6 గ్యారెంటీలు ఇప్పుడు హామీ ఇస్తున్నాం, వచ్చే నెలలో అమలు చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ఆషామాషీ ఎన్నికలు కాదని, ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ ఎవడిపాలైంది, ఇప్పుడు ఎవడేలుతున్నడు అని ప్రశ్నించారు. నిజానికి కాంగ్రెస్ సంధిస్తున్న ప్రశ్నలకు బిఆర్ఎస్ వద్ద సమాధానం లేదు. కరెట్ పూర్తిగా ఇస్తున్నామని ఖచ్చితంగా చెప్పడం లేదు. నిరుద్యోగుల విషయంలో మోసం చేసింది. ధరణి పేరుతో రైతులను మోసం చేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు (పనులు పూర్తి కాకముందే మేడిగడ్డ కుంగింది, అన్నారం పగిలింది.. సుందిదిళ్లకు దిక్కులేదు. లక్ష కోట్లు దిగమింగి పేక మేడలు కట్టిండన్న విమర్శలకు సమాధానం లేదు. స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి కోసం తెలంగాణ తెచ్చుకున్నం. త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ దొర కాళ్ల కింద నలిగిపోతోందని ఆవేదన సర్వత్రా ఉంది. ధనిక రాష్ట్రంలో ప్రతీనెలా మొదటి తారీఖు జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉంది. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ అంటుండు..ఈ ఎన్నికలు దొరలకు ప్రజలకు మధ్య జరుగుతున్నాయని కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోంది. ఇకపోతే కేసీఆర్ ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదు. బీఆరెస్ ఆరుగురు మహిళలకు టికెట్లు ఇస్తే.. కాంగ్రెస్ 12 మంది మహిళలకు టికెట్లు ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు న్యాయం జరుగుతుందని,లేకపోతే 30లక్షల మంది నిరుద్యోగ యువకులు అడవి బాట పట్టే పరిస్థితి వస్తుందని పిపిసి చీఫ్ రేవంత్ రెడ్డి హెచ్చరించారు. నిరుద్యోగ యువతి ప్రవళ్లిక ఆత్మహత్య చేసుకుంటే.. కేసీఆర్ ప్రభుత్వం ఆ కుటుంబం పరువును బజారుకీడ్చిందన్నారు. ఎలా ఆమె కేసును అభాసుపాలు చేశారో మనమంతా చూశామన్నారు. శిశుపాలుడి వంద తప్పులు పూర్తయ్యాక శిరచ్ఛేదనం జరిగింది. పాపాల భైరవుడు కేసీఆర్ వంద తప్పులు పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో శిరచ్ఛేదనం జరగాల్సిందే.. బీఆర్ఎస్ ప్రభుత్వం నేల కూలాల్సిందేనని అన్నారు. పదేళ్లలో ప్రజలకు కేసీఆర్ చేసిందేం లేదు. తన కుటుంబ సభ్యులకు పదవులు ఇచ్చుకుండు.. సర్పంచులు బిల్లులు రాక ఆత్మహత్య చేసుకుంటుంటే.. పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో ఆడబిడ్డలు ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి కేసీఆర్ పాలనలో దాపురించింది. మొత్తంగా ఎన్నికల వేళ కెసిఆర్ తమ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఎదురుదాడితో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పేస్థితిలో అధికార పార్టీ లేదని తేలిపోయింది. దీనిని బట్టే బిఆర్ఎస్ చిత్తశుద్ది ఏపాటితో అర్థం చేసుకోవచ్చు.

## ఎంపీ మాలోతు కవిత ఉదారత

మహబూబాబాద్,నవంబర్15(సమసమాజం):మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో కవిత ఎప్పుడు ముందే ఉంటారు. తాజాగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువతికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే.. బుధవారం డోర్నకల్ నియోజకవర్గంలో ప్రచారానికి బయలుదేరారు. కాగా, మార్గ మధ్యంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి శనిగపురం గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువతిని చూసి చూసిన ఎంపీ వెంటనే తన కాన్వాయిని ఆపారు. క్షతగాత్రురాలిని తానే స్వయంగా ఆటోలో ఎక్కించి దవాఖానకు తరలించి తన సేవాగుణాన్ని చాటుకున్నారు. ఎంపీ కవిత చొరవకు అన్ని వర్గాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## ప్లాస్టిక్ బాటిల్ తిరిగి ఇస్తే రూ.10 రిటర్న్



చెన్నై, నవంబర్ 15(సమసమాజం): వాడేసిన ప్లాస్టిక్ బాటిల్ తిరిగి అందిస్తే రూ.10 ఇస్తామని వండ లూరు జూ పార్కు అధికారులు తెలిపారు. 2 వేలకు పైగా వన్యమృగాలు, పక్షులున్న ఈ పా ర్కును వారం రోజుల్లో 3 వేల మంది, సెలవు రోజుల్లో సుమారు 9 వేల మంది వరకు సందర్శిస్తుం టారు. ప్లాస్టిక్ వినియోగాన్ని అడ్డుకొనేలా పార్కు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రవేశ ద్వారం లోనే సందర్శకులు తీసుకొచ్చే వస్తువులు తనిఖీ చేసి ప్లాస్టిక్ సంచుల్లో తీసుకొచ్చే ఆహార పదా ర్థాలను పేపర్ సంచుల్లోకి మార్చి అందిస్తున్నారు. అలాగే, జంతువుల బోన్లు, పార్కులో ప్లాస్టిక్ బాటిల్ పారవేయడాన్ని అడ్డుకొనేలా కొత్త విధానం అమల్లోకి తీసుకొచ్చారు. సందర్శకులు తీసు కొచ్చే ప్లాస్టిక్ బాటిల్‌పై స్టిక్కర్లు అంటించి రూ.10 రుసుము వసూలు చేస్తున్నారు. వారు తిరిగి వెళ్లే సమయంలో ఆ బాటిల్ అందిస్తే రూ.10 తిరిగి ఇస్తున్నారు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో పెరుగుతున్న ఆశలు

### ప్రచారంలో రోజురోజుకూ ప్రజల నుంచి ఆదరరణ ● మాజీ టిడిపి సభ్యులంతా మెల్లగా కాంగ్రెస్‌కు మద్దతు



హైదరాబాద్,నవంబర్15(సమసమాజం): కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీ నేతల్లో తెలంగాణపై ఆశలు చిగురించాయి. తెలంగాణలో మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా కాంగ్రెస్ కు కొంత అనుకూల పవనాలు వీస్తున్నాయి. అధికార పార్టీపై వ్యతిరేకత కావచ్చు, తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఓసారి అవకాశం ఇద్దామనే భావన కావచ్చు. క్రమంగా కాంగ్రెస్ వైపు సమీకృతం అవుతున్నారు. జూనియర్, సీనియర్ నేతలంతా గాంధీభవన్ కు క్యూ కడుతున్నారు. వరుసగా కండువాలు కప్పుకుంటున్న నేతలతో చాలా కాలం తర్వాత గాంధీభవన్ కళకళలాడుతూ ఉన్నది. ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావాలనే పట్టుదల అసలైన హస్తం నేతల్లో బలంగా కనిపిస్తోంది. ఈ క్రమంలో ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ దిక్కు చూస్తున్న తెలంగాణ ఉద్యమకారులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో మళ్లీ పునరాలోచనలో పడుతున్నారు. తెలుగుదేశం మాజీలంతా ఏకమవుతున్నారు. తెలంగాణ ఏర్పాటు తరవాత టిడిపిలో ఉండి.. చెల్లాచెదురైన వారంతా మళ్లీ గళం విప్పుతున్నారు. తెలుగుదేశం అభిమానుల ఓట్లను పట్టుకునే వేటలో పిసిసి చీఫ్ రేవంత్ పడ్డారు. ఇలా మాజీలంతా కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించడంతో బిఆర్ఎస్ ఆందోళనకు గురవుతోంది. తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్లను గంపగుత్తగా లాక్కోవడమే కాంగ్రెస్ లక్ష్యంగా ఉంది. చంద్రబాబు నాయుడు ఇప్పుడు కాంగ్రెస్ ద్వారా మళ్లీ పునరుజ్జీవం పొందేలా ప్లాన్ చేస్తున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయి. మద్దతుగా రేవంత్ రెడ్డి మాట్లాడటం తెలంగాణ సమాజాన్ని, ఉద్యమకారులను అవమానించడమేనని బిఆర్ఎస్ శ్రేణుల నుంచి విమర్శలు వస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో ఆయన రాజకీయ ఎత్తుగడలు అంతా ఓటల వేటకోసమే అని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ హైకమాండ్ ఓవైపు, సీనియర్లు మరోవైపు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రేవంత్ మరో రకంగా నరుక్కు వస్తున్నారు. టిడిపి శ్రేణులను ఏకం చేసి లబ్ది పొందాలన్న వ్యూహం అందులో దాగివుంది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ గెలుపొందడం కోసం టిడిపి శ్రేణుల మద్దతు పొందాలన్న వ్యూహం దాగివుంది. టీడీపీని రేవంత్ వీడినప్పటికీ చంద్రబాబు నాయుడుకే ఆయన వీర విధేయుడి అని ఎవరిని అడిగినా చెబుతారు. యాభై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో కన్నా పద్నాలుగేళ్ల టీడీపీ ప్రభుత్వంలో తెలంగాణ సర్వనాశనం అయింది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణలో ఆర్థిక విధ్వంసం కొనసాగింది. ప్రభుత్వ రంగ కంపెనీల మూత ఓవైపు, ఉద్యమకారులు, కవులు, కళాకారుల హత్యలు మరోవైపు. మూతపడిన కంపెనీల కార్మికలోకం అన్నమో రామచంద్రా అంటూ రోడ్డున పడ్డారు. రియల్ ఎస్టేట్ కోసం ఆల్విన్, ఆజంజాహి మిల్స్, హెచ్ఎంటీ, నిజాం షుగర్స్, ఐడీఎల్, ఐడీపీఎల్, నేతా స్పిన్నింగ్ మిల్స్, డీబీఆర్ మిల్స్ వంటి కంపెనీలు ఒక్కొక్కటిగా మూసేశాడు. చివరికి చార్మినార్ సిగరెట్, గోల్కొండ సిగరెట్ కూడా కనుమరుగు చేశాడు. సింగరేణి ఉద్యోగులను, ఆర్టీసీ ఉద్యోగులను డౌన్ సైజింగ్ పేరిట సంఖ్య కుదించాడు. సనత్ నగర్ పారిశ్రామిక వాడ,కాటెదాన్ పారిశ్రామిక వాడ, కొత్తూరు, జీడిమెట్ల, పటాన్ చెరు, చెంగిచెర్ల, బాలానగర్, ఉప్పల్ వంటి పారిశ్రామిక వాడలను స్మశాన వాటికలుగా దిగజార్చిన చరిత్ర చంద్రబాబది. కేవలం రియల్ ఎస్టేట్ కోసమే ఈ ఆర్థిక దురాగతాలకు పాల్పడి, ఇదంతా అభివృద్ధి ప్రణాళిక అని నమ్మబలికారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను కూడా చంద్రబాబు వదలలేదు. వ్యవసాయం దండగ అన్నారు. టూరిజం ముద్దన్నారు. చంద్రబాబు హయాంలోనే రైతుల ఆకలి చావులు, ఆత్మహత్యలు, కరువులు, వలసలు అధికమైనాయి.అధికారంలోకి రావాలంటే కెసిఆర్ వ్యతిరేకతతో పాటు..చంద్రబాబు అనుంగు శిష్యుల అంగబలం కావానలన్న ఆలోచనలో రేవంత్ దూకుడు మొదలు పెట్టారు. అందుకే రేవంత్ రెడ్డి చంద్రబాబు దిక్కు చూస్తున్నారు. ఈ క్రమంలోనే పాత టిడిపి నేతలంతా ఏకమవుతున్నారని గుర్తించాలి. ఇలా బిఆర్ఎస్ అసంతృప్తులకు కాంగ్రెస్ వేదిక కాబోతున్నది. ఒక్కొక్కరుగా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఇప్పటికే తమ్మల చేరగా తాజాగా మైనంపల్లి కూడా పార్టీని వీడారు. ఆయినా బిఆర్ఎస్ చలించడం లేదు. మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్‌లో చేరికతో హైదరాబాద్‌లో కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, మెదక్ నియోజకవర్గాలతో ఇంకా ఒకట్రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన బిగ్ షాట్‌లు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో వీరంతా కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. వీరందర్నీ సాదరంగా కాంగ్రెస్ పెద్దలు పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలోనే బీఆర్ఎస్‌లో టికెట్ రాని మరో ఇద్దరు సిట్టింగులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడానికి ముహూర్తం ఫిక్స్ చేసుకున్నట్లుగా తెలియవచ్చింది. అయితే.. ఈసారి చిరుమర్తికే కేసీఆర్ టికెట్ ఇవ్వడంతో తీవ్ర అసంతృప్తికి లోనైన వీరేశం కాంగ్రెస్ కండువా కప్పేసుకున్నారు. ఇక కంభం అనిల్ కుమార్ పక్కాగా గెలుస్తారని ఢిల్లీలోని హైకమాండ్‌కు వరుస నివేదికలు వెళ్లడంతో తిరిగి సొంత గూటికి తీసుకురావడానికి రంగంలోకి దిగిన రేవంత్ రెడ్డి.. పార్టీలోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. ఈ నేతలందరికీ దాదాపు టికెట్లు ఫిక్స్ అయినట్లుగా సమాచారం. మొత్తానికి చూస్తే.. తాజా చేరికలతో మూడు నుంచి నాలుగు నియోజకవర్గాల్లో కచ్చితంగా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని పార్టీ పెద్దలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఆరేళ్ల చిన్నారిపై ఎగబడ్డ వీధికుక్కలు



చెన్నై,నవంబర్15(సమసమాజం): ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో వీధికుక్కలు భీభత్సం సృష్టించాయి. ఓ కుక్కల గుంపు 6 ఏళ్ల చిన్నారిపై మూకుమ్మడిగా దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన చిన్నారిని హుటాహుటీన ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది.ఆస్పత్రిలో పరీక్షించిన వైద్యులు అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు ధృవీకరించారు. కుక్కల దాడిలో బలమైన గాయాలు కావడంతో చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న బిడ్డ చనిపోవడంతో బిడ్డ తల్లిదండ్రులతోపాటు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తర ప్రదేశ్‌లో బుధవారం ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. బరేలీలోని షేర్‌ఘర్ పట్టణంలోని 5వ వార్డులో నివసిస్తున్న చేదలాల్ భార్య, పిల్లలతో నివసిస్తున్నాడు. వారి 6 ఏళ్ల కుమారుడు దక్షు, ఇతర పిల్లలతోకలిసి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సమీపంలోని పొలంలో ఆడుకోవడానికి వెళ్లాడు. ఇక్కడి నుంచి పిల్లలు ఆడుకుంటూ అడవి వైపు వెళ్లారు. అక్కడ ఆడుకుంటున్న చిన్నారులపై వీధికుక్కలు దాడి చేశాయి. దీంతో పిల్లలందరూ భయంతో అక్కడి నుంచి పారిపోయారు. కానీ దక్షు మాత్రం అక్కడే కింద పడిపోయాడు. దీంతో వీధి కుక్కలు దక్షుపై దాడి చేశాయి. పిల్లాడి శరీరాన్ని పీక్కుతినడంతో శరీర భాగాల నుంచి తీవ్రరక్తస్రావం అయ్యింది.ఇంతలో, పిల్లలు గ్రామానికి పరిగెత్తుకెళ్లి దక్షు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో కుటుంబ సభ్యులు అడవి వైపు పరుగులు తీశారు. అక్కడ చిన్నారి రక్తం మడుగుల్లో నేలపై పడి ఉన్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు దక్షును తీసుకుని ఆసుపత్రికి పరుగులు తీశారు. అయితే అక్కడ వైద్యులు పరీక్షించి, చిన్నారి అప్పటికే చనిపోయినట్లు ధృవీకరించారు. దక్షు మరణవార్త విన్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తల్లి ఏడుస్తూ స్పృహతప్పి పడిపోయింది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నివాస ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు ముందు కూడా చాలా మంది పిల్లలు కుక్కల బారిన పడ్డారని అన్నారు. అయితే వీధికుక్కలను ఎవరూ పట్టుకోవడనికి రావడం లేదని అన్నారు. వెంటనే కుక్కల బెడదను నివారించాలంటూ డిమాండ్ చేశారు.

## 29, 30 తేదీల్లో తెలంగాణలో స్కూళ్లకు సెలవు



హైదరాబాద్, నవంబర్ 15(సమసమాజం): రాష్ట్రంలో ఈ నెల 30వ తేదీన పోలింగ్ జరగనున్నందున ఆ రోజుతో పాటు ముందు రోజు కూడా ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఇవ్వనున్నారు. మొత్తం 1.06 లక్షల మంది ఉపాధ్యా యుల్లో 80 శాతం మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటారు. పోలింగ్ కేంద్రాలు గా ఉండే ప్రభుత్వ పాఠ శాలలకు సిబ్బంది ముందురోజు మధ్యాహ్నం నుంచే చేరుకుంటారు. ఈనె ల 29వ తేదీ ఉదయం 7 గంటలలోపే ఈవీఎంలను తీసుకునేందుకు ఉపాధ్యాయులు రిపోర్ట్ చేయా ల్సి ఉంటుంది. అందువల్ల ఈ నెల 29, 30 తేదీల్లో బడులకు సెలవులని విద్యాశాఖ వర్గాలు చెబుతు న్నాయి. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ సూచన మేరకు అధికారికంగా ప్రకటించనున్నారు. పోలింగ్ పూర్తయ్యి ఈవీఎంల ను తీసుకొని ఆయా కేంద్రాలకు వెళ్లి సమర్పించి వచ్చే సరికి అర్ధరాత్రి దా టుతుందని, అందువల్ల విధుల్లో పాల్గొన్న వారికి డిసెంబరు 1వ తేదీ కూడా సెలవు ఇవ్వాలని రాష్ట్ర గెజిటెడ్ ప్రధానో పా ధ్యాయుల సంఘం అధ్యక్షుడు రాజభాను చంద్రప్రకాశ్, తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసి యేషన్ (టీఎంఎస్‌టీఏ) రాష్ట్ర అధ్యక్షుడు భూతం యాకమల్లు ఎన్నికల సంఘాన్ని కోరారు.

# దక్షిణాదిన తొలిసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




(మొదటి పేజీ తరువాయి) రాష్ట్రమంతా పింక్ వేవ్ కనిపిస్తోందని, మూడో సారి సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చి దక్షిణాదిన తొలిసారి హ్యాట్రిక్ సాధించి రికార్డు సృష్టిస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ప్రజలు గర్వంగా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ను గెలిపించాలన్న ఆశతో ఉన్నారని పేర్కొన్నారు. బోధన్ ప్రజా ఆశీర్వాద సభలో కవిత పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ అంటే అభివృద్ధికి గుర్తు. కేసీఆర్ అంటే ప్రేమకు పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. గులాబీ జెండా ఎత్తి తెలంగాణ ఉద్యమానికి బయలుదేరినప్పుడు ఇదే కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎక్కడున్నారని ప్రశ్నించారు. అందరూ పిడికిలి ఎత్తి ఉద్యమం చేస్తున్నప్పుడు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బందూక్ పట్టుకొని ప్రజల మీదకి పచ్చిన విషయాన్ని మరిచిపోతారా అని అడిగారు. రైతుబంధును రైతులకు బిచ్చమేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, పెన్షన్లు, బీమా వృథాగా ఇస్తున్నామని కూడా అంటున్నారు. అధికారంలో లేనప్పుడే ఇంత అహంకారంతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రేపు పొరపాటున అధికారంలోకి వస్తే కనీసం ప్రజలను పట్టించుకుంటారా అన్నది ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ అంటే ఆత్మీయత అని, కాంగ్రెస్ పార్టీ అంటే అహంకారం అని తెలిపారు. గ్రామల్లో తెలంగాణ అభివృద్ధిపై చర్చించాలని కోరారు. బోధన్ కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి గతంలో సాగునీటి శాఖ మంత్రిగా పనిచేసినా కూడా ఒక్క చెరువును మరమ్మత్తు చేయలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్ నిజాం సాగర్ కాలువల ఆధునీకరణకు కృషి చేశారని, ఎన్నో చెరువులను బాగు చేసుకున్నామని, చివరి ఆయకట్టుకు కూడా నీళు పచ్చేలా పని చేసుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్ కు బోధన్‌ను బహుమానంగా ఇద్దామని పిలుపునిచ్చారు.

## బాన్సువాడ అభివృద్ధికి ఎంతో కృషి చేశా

### మరోమారు దీవిస్తే మరింత ప్రగతి సాధిస్తా

### ప్రచారంలో పోచారం శ్రీనివాసరెడ్డి



నిజామాబాద్,నవంబర్15(సమసమాజం): బాన్సువాడ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపానని.. నియోజకవర్గ ప్రజలకే తన జీవితం అంకితమని బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండలంలోని బర్ధిపూర్, కల్లూర్, కొడిచెర్ల, పాత పొతంగల్, కొత్త పొతంగల్, హంగర్గా, జల్లాపల్లి ఫారం, జల్లాపల్లి అబాదిలో బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్పీకర్‌కు గ్రామాల్లో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ఆశీస్సులతో మీ ముందుకు మరోసారి వచ్చానని తనకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కొందరు నాయకులు టూరిస్టుల్లా వస్తుంటారని వారిని ప్రజలు నమ్మొద్దన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మ్యానిఫెస్టో విడుదల చేశారని తెలిపారు. వేల కోట్లు నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని.. మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మి ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఉన్నాయన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమన్నారు. స్పీకర్ ఆధ్వర్యంలో కల్లూర్, పొతంగల్ తదితర గ్రామాల్లో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బర్ధీపూర్, పొతంగల్‌లో పలు కుల సంఘాల వారు ఏకగ్రీవంగా మద్దతూ తెలుపుతూ పత్రాలు అందజేశారు.

# ఇక ఎర్ర చందనం సాగు ఇక చట్టబద్ధం



(మొదటి పేజీ తరువాయి) ,కర్నూలు జిల్లాలోని శేషా చలం, వెలుగొండ, పాలకొండ, నల్లమల అడవులు తూర్పుకనుమల్లో వరకు విస్తరించి ఉన్నాయి. ఎక్కువగా శేషాచలం, వెలుగొండల్లో మాత్రమే ఎర్రచందనం అధికంగా పెరుగుతుంది. ఇక్కడ పెరిగే ఎర్రచందనానికి ఔదగుణాలతో పాటు మంచి రంగు నాణ్యత ఉంటుంది.

# ఎన్నికల వేళ మధ్యప్రదేశ్ బీజేపీకి భారీ షాక్!




భోపాల్, నవంబరు 15(సమసమాజం): మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వేళ అధికార బీజేపీ ఆత్మరక్షణ లో పడింది. మధ్యప్రదేశ్ సీఎం రేసులో ఉన్న కేంద్రమంత్రి నరేంద్రసింగ్ తోమర్ కుమారుడు దేవేం ద్రసింగ్‌కు సంబంధించిన వివాదాస్పద వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వీడి యోలో దేవేంద్ర సింగ్ రూ.500 కోట్లకు సంబంధించి డీల్ కుదుర్చుకుంటున్నట్టుగా ఉందని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇది 'వ్యాపం' కుంభకోణం కన్నా పెద్దది. అయినా ఇప్పటికీ దీనిపై విచారణ లేదు. ఈడీ, సీబీఐలు ఇటువైపు కన్నెత్తి చూడవు' అని దుయ్యబట్టారు. ఓ వారం కిందట కూడా దేవేంద్రసింగ్‌కు సంబంధించి కొన్ని వీడియోలు బయటకు వచ్చాయి. వాటిలో ఒకటి రూ.100 కోట్లు, మరొకటి రూ.18–21 కోట్లకు సంబంధించిన డీల్‌పై ఆయన మాట్లాడుతున్నట్టు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తమ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఈ వీడియోల అంశాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తోంది. అయితే, బీజేపీ మాత్రం ఈ వీడియోలను నకిలీవిగా కొట్టిపారేస్తోంది. మరోవైపు దేవేం ద్ర సింగ్.. ఈ వీడియోలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, కేంద్ర మంత్రి తోమర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

# ఓటర్లకు నకిలీ మద్యం.. ప్రజల ప్రాణాలతో చెలగాటం



హైదరాబా, నవంబర్ 15(సమసమాజం): అసెంబ్లీ ఎన్నికల వేళ నకిలీ మద్యం కలవరపెడుతోంది. ప్రచారంలో పాల్గొనే జనానికి, ఓటర్లకు ఈ నకిలీ మద్యాన్ని అంటగడుతున్నట్లు తెలిసింది. ఫ్రీగా వస్తుందని ఇలాంటి లిక్కర్ తాగితే ప్రాణాలకే ముప్పని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల్లో ఓట ర్లను మభ్యపెట్టేందుకు లీడర్లు లిక్కర్?ను సప్లై చేస్తుంటారు. క్యాంపెయిన్ లో కార్యకర్తలకు, తిరిగే జనానికి బిర్యానీ ప్యాకెట్లతో పాటు లిక్కర్ బాటిళ్లు ఇస్తుంటారు. అయితే వాటిని ఎక్కడి నుంచి తీసు కువచ్చారు... అది ఒరిజినలా..నకిలీనా.. అనేది ఎవరికీ తెలియడం లేదు. డిమాండ్ ను దృష్టిలో పె ట్టుకుని అక్రమార్కులు నకిలీ లిక్కర్ ను మార్కెట్ లోకి విచ్చలవిడిగా విడుదల చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేవాళ్లకు, ఓటర్లకు గుట్టుచప్పుడు కాకుండా ఈ మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. మునుగోడు బైపోల్ సమయంలోనూ మద్యం ఏరులై పారింది. అప్పుడు కూడా నకిలీ లిక్కర్ సప్లయ్ అయినట్లు కొందరు అధికార పార్టీ లీడర్లే వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లోనూ నకిలీ లిక్కర్ పై కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క సంచలన కామెంట్స్ చేశారు. అధికార పార్టీ లీడర్లు నకిలీ లిక్కర్?ను సరఫరా చేస్తున్నారని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆమె మండిపడ్డారు. న్నికల్లో మద్యం సరఫరా చేసేందుకు అడ్డాలు పెట్టుకుని మరీ నకిలీ లిక్కర్ ను అక్రమార్కులు తయారు చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా పేదలు, మధ్యతరగతి వాళ్లు తాగే రూ.వెయ్యి లోపు ధర ఉన్న మద్యం బ్రాండ్లే ఎక్కువగా కల్తీ చేస్తున్నారు. వాటిని పలురకాల బ్రాండ్ల తో అమ్ముతున్నారు. తనిఖీల్లో భాగంగా ఈసీ ఇప్పటి వరకు లక్షా 10 వేల లీటర్ల లిక్కర్ ను సీజ్ చేసింది. ఇందులో 30 శాతం వరకు నకిలీ బ్రాండ్ లిక్కరేనని అధికారులు గుర్తించినట్లు తెలిసింది. సింగరేణిలోని గోదావరిఖని, మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో.. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో నకిలీ మద్యం తయారవుతున్నట్లు ఎక్సైజ్ వర్గాలు అంటున్నాయి. నకిలీ మద్యం తయారు చేస్తున్న కొన్ని ముఠాలు.. తక్కువ ధరకే వాటిని సరఫరా చేస్తున్నాయి. గ్రామాల్లో లీడర్లను, వారి అనుచరులను సంప్రదించి వారికి కొంత కమిషన్ ఇచ్చి, పెద్ద మొత్తంలో నకిలీ లిక్కర్ ను అంటగట్టి సొమ్ము చేసు కుంటున్నాయి. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సీజన్ కావడంతో పార్టీలు, అభ్యర్థులు ఇంటింటి ప్రచా రం సాగిస్తున్నారు. కార్నర్ మీటింగ్ లు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. వీటికి జనసమీకరణ చేయడం తో పాటు రోజువారీగా కార్యకర్తలను తమ వెంట తిప్పుకుంటున్నారు. అడ్డా కూలీలు, సీజన్ పని లేకుండా ఉన్నోళ్లు ఎలక్షన్ క్యాంపెయిన్ కు జోరుగా వెళ్తున్నారు. వీరికి బిర్యానీ ప్యాకెట్ల తోపాటు లిక్కర్ ను లీడర్లు సమకూరుస్తున్నారు. ఇల లిక్కర్ కు ఎక్కువగా డిమాండ్ ఉండటంతో అక్రమా ర్కులు తాము తయారు చేసిన నకిలీ మద్యాన్ని చోటామోటా లీడర్ల ద్వారా జనంలోకి వదులు తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా 70 శాతం కల్తీ బాటిళ్లు, 30 శాతం ఒరిజినల్ బ్రాండ్లతో కలిపి అన్నీ ఒరిజినల్ అని నమ్మేలా సరఫరా చేస్తున్నారు. తక్కువ ధరకే వస్తుండటంతో పార్టీలు, అభ్యర్థులు కూడా ఇవేమీ ఆలోచించకుండా ఓకే చెప్తున్నారు. రాష్ట్రంలో ప్రతి రోజు సగటున దాదా పు రూ. 100 కోట్ల లిక్కర్ అమ్మకాలు జరుగుతుంటాయి. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందు రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసం వివిధ రకాలుగా లిక్కర్ సేల్స్ పెంచే ప్రయత్నం చేసింది. చెక్కులు తీసుకుని కూడా వైన్స్ కు లిక్కర్ సప్లయ్ పెంచింది. దీంతో ఆదాయం డబుల్ అయింది. చాలా మంది వైన్స్ ఓనర్లు ఎన్నికల కోసం పెద్ద మొత్తంలో లిక్కర్ ను ముందస్తుగా డంప్ చేసుకున్నారు. ఇప్పుడు కొందరు ఆ సీసాల్లో సగం లిక్కర్ ఖాళీ చేసి.. ఇంకో సగంలో లిక్కర్ కలర్ వచ్చేలా వివిధ రకాల కెమికల్స్ ను, చీప్ లిక్కర్ ను కలిపి అమ్ముతున్నారు. అలాగే, రెక్టిఫైడ్ స్పిరిట్‌తో కూడా నకిలీ మ ద్యం తయారు చేస్తున్నారు. పలురకాల బ్రాండ్లకు చెందిన మూతలు, లేబుళ్లను కొనుగో లు చేసి, పాత సీసాల్లో రెక్టిఫైడ్ స్పిరిట్‌ను నింపి, వాటిలో మద్యం రంగు వచ్చే విధంగా క్యారామా ల్ లిక్విడ్‌ను కలిపి ప్యాక్ చేస్తున్నారు. వీటిని ఎక్కువగా బెల్టుషాపులకు సరఫరా చేస్తున్నట్లు సమా చారం. ఇలా నెల రోజుల వ్యవధిలోనే నకిలీ మద్యం దందా వందల కోట్ల రూపాయల్లో నడిచినట్లు ఎక్సైజ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# 60 ఏండ్లు దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉండి ఏమి చేయలేదు

- అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తడా..?
- 11 సార్లు అధికారంలో ఉండి ఏం చేయని కాంగ్రెసోడు ఇప్పుడు చేస్త అంటే ఎట్ల నమ్ముతరు..?'
- కథలాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో మంత్రి కేటీఆర్
- వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలో నెంబర్ వన్
- ఆరున్నర ఏళ్లు మాత్రమే బీఆర్ఎస్ పని చేసింది
- 55 ఏళ్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ వాళ్ళు ఏం చేశారు?
- సెస్ వాళ్ళను కరెంట్ కోసం బ్రతిమిలాడాం
- కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోసం పొలాల్లో ప్రతిరాత్రి జగరనే
- రాజన్న సిరిసిల్ల ప్రజా ఆశీర్వాద సభలో కేటీఆర్



వేములవాడ,నవంబర్15(సమసమాజం): కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉండి ఏమీ చేయలేదని.. ఇప్పుడు గెలిపిస్తే అది చేస్తం, ఇది చేస్తం అని పార్టీ నేతలు కోతలు కోస్తున్నరని మంత్రి కేటీఆర్ విమర్శించారు. వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ మాటలు నమ్మవద్దని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి లేదని, అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తడా..? అని మంత్రి ప్రశ్నించారు. '2014కు ముందు తెలంగాణల కరెంటు గోస ఎట్లుండె. ఎవరన్న చచ్చిపోతే స్నానాల కోసం ఒక్క అరగంట కరెంటు ఇయ్యమని బతిమాలేటోళ్లు. రాత్రిపూట కరెంటు వచ్చేది. పొలాలకు నీళ్లు పెడుతందుకు రైతులు అర్ధరాత్రి బావుల కాడికివొయి పాములు కరిచి, తేళ్లు కరిచి చచ్చిపోయింర్రు. దినమంత పనిచేసి కాసేపు పండుకుందామంటే కరెంటు లేక ఇంట్లె పంక తిరగకపోయేది. కరెంటు లేక ఇంత అస్తవ్యస్తమైన జీవితం ఉండేది. ఇప్పుడు ఆ అవస్తలు అన్నీ తీరిపోయినయ్. కాంగ్రెసోడు 60 ఏండ్లు చేయని పని, మేం ఆరున్నర ఏండ్లల్ల చేసినం. దయచేసి మీరంతా బాగా ఆలోచించండి. ఆలోచించి ఓటేయండి' అని మంత్రి ఓటర్లను కోరారు. 'ఎండకాలం వస్తే ఊర్లల్ల తాగునీళ్లకు అవస్తలు ఉండె. ప్రజాప్రతినిధులు ఊర్లళ్లకు పోతందుకు బయపడేటోళ్లు. ఊర్లెకు పోతే మహిళలు బిందెలు పట్టుకుని ఏడ అడ్డం తిరుగుతరో అని గుబులు పడేటోళ్లు. ఇప్పుడా పరిస్థితి ఉందా..? కేసీఆర్ సీఎం అయినంక ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నయ్. ఇవన్నీ మీరు ఆలోచన చేయాలె. ఇంత అభివృద్ధి చేసినా కాంగ్రెసోడు, బీజేపోడు తప్పుడు కూతలు కూస్తుంర్రు. వాళ్ల మాటలు నమ్మి మోసపోకండి. బీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలో ఉందిగా.. ఈసారి కాంగ్రెస్‌కు ఇద్దాం అని ఆడొగడు, ఈడొగడు అంటున్నరట. నిన్న అన్నం తిన్నమని, ఇయ్యాల తినమా..? మంచి చేసెటోళ్లను మళ్లమళ్ల గెలిపిస్తే తప్పేంది..? అయినా గతంలో 11 సార్లు అధికారంల ఉండి ఏం చేయని కాంగ్రెసోడు ఇప్పుడు చేస్త అంటే ఎట్ల నమ్ముతరు..?' అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. 'కాంగ్రెసోళ్లు ఏం చెప్తున్నరు..? మూడు గంటల కరెంటు చాలు రైతులకు అని కుళ్లా మాట్లాడుతున్నరు. ఏకంగా పీసీసీ అధ్యక్షుడే ఈ మాట అంటున్నడు. 10 హెచ్‌పీ మోటార్లు పెడితే పొలాలు అయ్యే పారుతయ్ అని చెప్తున్నడు. ఇట్లాంటి కాంగ్రెసోళ్లను మళ్లా గెలిపిస్తరా..? మళ్లా ఎనకటి రోజులు తెచ్చుకుంటరా..? 60 ఏండ్లు అధికారంల ఉండి ఏం జేయని సన్నాసోడు ఇప్పుడు చేస్తడా..? చేస్త అంటే నమ్ముదామా..? అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తడా..?' అని మంత్రి ఓటర్లను ఆలోచింపజేశారు.ం

# కేసీఆర్ పోలీసులతో అభ్యర్థులను బెదిరిస్తున్నారు



హైదరాబాద్,నవంబర్15(సమసమాజం): గడిచిన పదేళ్లలో తెలంగాణకు బానిస బతుకులు, దోపిడి పాలన మాత్రమే మిగిలిందని.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబపాలనపై అసహ్యం ఏర్పడిందని.. ఈ నిరంకుశపాలనను ప్రజలు అంతమొందించాలని నిర్ణయించుకున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. పలుచోట్ల అభ్యర్థులను పోలీసులతో బెదిరించి నామినేషన్లు ఉపసంహరించుకునేలా చేస్తున్నారని దుయ్యబట్టారు. గజ్వేల్‌లో కేసీఆర్‌పై 114 మంది ధరణి బాధితులు నామినేషన్లు వేశారని, కామారెడ్డిలో 58 మంది ధరణి బాధితులు నామినేషన్లు వేశారని పేర్కొన్నారు. బీజేపీ తరపున 39 మంది బీసీ అభ్యర్థులు బరిలో ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 22 మంది బీసీలకు మాత్రమే టికెట్లు ఇచ్చిందని, బీఆర్ఎస్ 23 మంది బీసీలకు మాత్రమే టికెట్ ఇచ్చిందని పేర్కొన్నారు. బీజేపీ మాత్రమే బీసీల గురించి ఆలోచిస్తోందన్నారు. రెండు జనరల్ స్థానాల్లో ఇద్దరు ఎస్సీలకు టికెట్లు ఇచ్చామన్నారు. గజ్వేల్‌లో ఈటల పోటీ చేస్తారని అనగానే కేసీఆర్ భయపడ్డారని ఎద్దేవా చేశారు. గజ్వేల్‌లో ఓడిపోతాననే భయంతో.. కేసీఆర్ కామారెడ్డి నుంచి కూడా పోటీ చేస్తున్నారని దుయ్యబట్టారు. గజ్వేల్, కామారెడ్డి రెండు స్థానాల్లో కేసీఆర్ ఓడిపోతారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఓడిపోకూడదని.. రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని రంగంలోకి దింపారని ఆరోపించారు. తండ్రి, కొడుకులు.. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరు ఈ ఎన్నికల్లో ఓడిపోతారని జోస్యం చెప్పారు. తెలంగాణ తెచ్చుకుంది.. కేసీఆర్ కుటుంబం దోపిడీ చేసేందుకు కాదన్నారు. కేసీఆర్ కూడా ప్రధానిగా అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రచార ప్రసంగాలలో పస లేదని.. బలవంతంగా ప్రజలను సభలకు తీసుకెళుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం బీసీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ చెబుతున్నారని.. నరేంద్ర మోదీ పాలనకు భవిష్యత్తు లేదని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అరు నెలలకో ఒక ముఖ్యమంత్రి అవుతారని.. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తే మూడు నెలలకు ఒక ప్రధాని మారుతారని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తుకు సంబంధించినవని.. రాష్ట్ర ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ, జనసేన కలిపి బీసీలకు 39సీట్లు కేటాయించామన్నారు. 17 తేదీన సాయంత్రం అమిత్ షా రాష్ట్రానికి వస్తారన్నారు. 18న గద్వాల్, నల్గొండ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో నిర్వహించే సభల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే నష్టమే తప్ప.. లాభం లేదు. రాష్ట్రంలో వ్యవస్థీకృతమైన మార్పు బీజేపీతోనే సాధ్యం. రాష్ట్రంలో గత పది రోజులుగా బీజేపీకి అనుకూల వాతావరణం నెలకొంది. బీసీ ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ హామీలతో ప్రజల మద్దతు లభిస్తోంది. బీఆర్ఎస్‌కు ప్రధానమైన పోటీ బీజేపేనని అన్నారు.

# రేవంత్ రెడ్డి కాబోయే సీఎం..

## షబ్బీర్ అలీ కీలక వ్యాఖ్యలు



కామారెడ్డి,నవంబర్15(సమసమాజం): ఏ పార్టీలో అయినా ఎమ్మెల్యేస్థాయి నాయకులు బోలెడు మంది ఉంటారేమో గానీ సీఎం రేసులో మాత్రం ఒకరిద్దరే కనిపిస్తారు. కానీ కాంగ్రెస్ లెక్కవేరు. పార్టీలో ఛాన్స్ వస్తే ప్రతీ కార్యకర్త ముఖ్యమంత్రినే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి ఎవరో.. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ షబ్బీర్ అలీ తేల్చేశారు. తమ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాబోయే సీఎం అంటూ షబ్బీర్ అలీ కుండ బద్దలు కొట్టారు. కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండలం రెడ్డిపేటలో కాంగ్రెస్ పార్టీ తరుపున చేపట్టిన ఎన్నికల ప్రచార రోడ్డు షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ సీఎం అభ్యర్థిపై కామెంట్ చేయడం సంచలనంగా మారింది.తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డినే కాబోయే ముఖ్యమంత్రి అని, కామారెడ్డిలో ఆయనను గెలిపించాలని షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. 'షబ్బీర్ కామారెడ్డి విడిచి ఎక్కడికీ పోలేదని, మీ గుండెల్లో ఉన్నానంటూ సెంటిమెంట్ పలికించారు. తెలంగాణ ప్రజల మేలు కోసం రేవంత్ రెడ్డి ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారని, ఆయనన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. షబ్బీర్ అలీ వ్యాఖ్యలు కాంగ్రెస్ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఇదిలావుంటే, కామారెడ్డి నుంచి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్‌తో పాటు ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుండటంతో రేవంత్ కొడంగల్‌తో పాటు కామారెడ్డిలో కూడా బరిలో నిలిచారు.సీఎం క్యాండిడేట్‌గా ఎప్పుడూ ఒక్కరే కనపడడం మంచిదా, ఒకరు కాకపోతే ఇంకొకరు ఉన్నారనే ఆప్షన్ ఉండడం బెటరా? ఏమో.. దీనికి సమాధానం ఎవరూ చెప్పలేరు. కాకపోతే, సీఎం కుర్చీ కోసం కొట్లాటలు, ముఖ్యమంత్రి పీఠాన్ని పంచుకోకుండా ఉంటే చాలనేది మెజారిటీ వర్షన్. ఒకవేళ ముఖ్యమంత్రి స్థానం కోసం కొట్టుకుంటున్నారని తెలిస్తే మాత్రం అంతకంటే నెగటివ్ ఇంకోటి ఉండదు. కానీ, కాంగ్రెస్ అడుగులు, నేతల మాటలు అలాగే ఉన్నాయన్న విమర్శ వినిపిస్తోంది. మీడియా అడిగినప్పుడేమో.. సీఎం ఎవరన్నది గెలిచిన తరువాత హైకమాండ్ నిర్ణయిస్తుంది అని చెబుతున్నారు. నియోజకవర్గాలకు వెళ్లినప్పుడేమో.. 'నేనే గెలుస్తా.. సీఎం నేనే అవుతా' అంటున్నారు. గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ నేతల నుంచి ఇవే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఏదేమైనా కాంగ్రెస్ పార్టీ నుంచి కనీసం అరడజను మంది సీఎం రేసులో ఉన్నారనేది నిజం. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి.. వీళ్లంతా సీఎం పదవి విషయంలో అడపా దడపా నోరు మెదుపుతూనే ఉన్నారు. కాగా.. ఇప్పుడు షబ్బీర్ అలీ చేసిన వాఖ్యల పట్ల.. కాంగ్రెస్ పార్టీలోని మిగతా సీఎం అభ్యర్థులు ఎలా స్పందిస్తారన్నదీ ఆసక్తికరంగా మారింది. అయితే.. ప్రత్యర్థి పార్టీలకు ఎప్పుడు ఎదో ఒక అవకాశమిచ్చే కాంగ్రెస్.. తాజాగా ఇలా సీఎం అభ్యర్థి విషయంలో వాళ్లలో వాళ్లే ప్రకటించుకుంటూ విమర్శనాస్త్రాన్ని ఇచ్చినట్టయింది. మరోసారి సీఎం అభ్యర్థిగా రేవంత్ రెడ్డి పేరు బహిర్గతం కావడం.. పార్టీలో అంతర్గతంగా భేదాభిప్రాయాలు బయటపడి, వాళ్ళల్లో వాళ్లే తగవులాడుకుంటారని ప్రత్యర్థులు సెటైర్లు వేస్తున్నారు. మొత్తానికి కాంగ్రెస్ తరపున సీఎం అభ్యర్థులు అరడజను మంది ఉన్నారు. ఇదే ఇతర పార్టీలకు ఆయుధంగా మారింది. మీ పార్టీలో సీఎం అభ్యర్థి ఎవరో చెప్పండని టార్గెట్ చేస్తున్నారు. ఈ టాపిక్‌ను వీలైనంత వరకు డార్క్‌సైడ్‌న ఉంచాల్సిన కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా.. తానే సీఎం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏదైతేనేం.. కాంగ్రెస్ నుంచి సీఎం ఎవరు అనేది ఇకపై ప్రధాన ప్రచారాస్త్రం కాకుండా చూసుకోవడమే ఆ పార్టీ ముందున్న టార్గెట్.

# నాకు పదవులు అవసరం లేదు..

## జిల్లా అభివృద్ధి కోసమే బరిలో ఉన్నాబఆత్మీయ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల



ఖమ్మం,నవంబర్15(సమసమాజం): ఖమ్మం జిల్లా ఎస్ఆర్ కన్వెన్షన్ లో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆత్మీయ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. నాకు రాజకీయ జన్మ ఇచ్చిన పూజ్యులు ఎన్టీఆర్ అని, రాష్ట్ర విభజనతో ప్రాంతీయ పార్టీలకు రాష్ట్రంలో అవమానాలు ఎదురైనా తెలుగుదేశంలోనే ఉన్నానన్నారు. మార్చి 29న దేవుడు ఎన్టీఆర్ పెట్టిన ముహూర్తం ఆ దేవుడు కూడా మార్చలేడని, గోదావరి జలాల తో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయాలనేది నా ఆశయమన్నారు. చిన్న వయస్సులో ఎన్టీఆర్ అవకాశం ఇచ్చారని, నా రాజకీయ లక్ష్యం పూజ్యులు ఎన్టీఆర్ బాటలో రైతాంగం కోసం పనిచేయడమన్నారు తుమ్మల. అంతేకాకుండా.. 'నాకు పదవులు అవసరం లేదు. జిల్లా అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా బరిలో ఉన్నా. భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ నన్ను అక్కున చేర్చుకుంది. ఖమ్మం గెలుపు తెలంగాణ గెలుపు. నేను కష్టపడ్డ పార్టీ నన్ను ఓడించిందంటే ఆ పార్టీలో ఉండకూడదు అని వచ్చా. ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ జెండా ఎగరబోతుంది. ఖమ్మం లో కాంగ్రెస్ గెలుపు తెలంగాణ రాజకీయాల్లో మలుపు. తెలుగుదేశం పార్టీ నాకు మద్దతు గా నిలిచిందంటే ముప్పై ఏళ్ల కష్టం కు గౌరవం దక్కింది. ఖమ్మం జిల్లా రాజకీయాలను మలుపు తిప్పే ఎన్నికలు ఇవి. రాష్ట్రం అంతా వదిలి ఖమ్మం పాలేరు లో ఓడించాలని బి.ఆర్.ఎస్ ప్రయత్నం చేస్తుంది. అది మీ తరం కాదు. ఈ ఎన్నికలు అహంకారానికి ఆత్మ గౌరవం కు మధ్య జరుగుతున్న ఎన్నికలు. సన్నాసుల్లా బతికే జాతి కాదు తల ఎత్తుకుని బతికే జాతి మనది. నా గెలుపు కోసం మద్దతుగా నిలిచిన తెలుగుదేశం శ్రేణులకు ధన్యవాదాలు.' అని తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

# నాటి నుంచి నేటి దాకా కాంగ్రెస్ పార్టీనే తెలంగాణకు శత్రువు



(మొదటి పేజీ తరువాయి)నిజాం రాజులు, కాకతీయ రాజులు కట్టించిన ప్రాజెక్టులు, చెరువులతో చాలా బాగుండే. తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఏపీలో కలిపితే ఆ చిన్న తప్పుకు 58 ఏండ్లు కొట్లాడాల్సి వచ్చింది. 1969లో 400 మందిని కాల్చేశారు. నేను ఉద్యమం మొదలుపెడితే మీరంతా కలిసివచ్చారు. బోధన్‌లో నెలల తరబడి నిరాహార దీక్షలు జరిగాయి అని కేసీఆర్ గుర్తు చేశారు. దుర్మార్గమైన కాంగ్రెస్ నాటి నుంచి నేటి దాకా తెలంగాణకు శత్రువే. 2004లో పొత్తు పెట్టుకుంటామని వచ్చారు. తెలంగాణ ఇస్తారని నమ్మి పొత్తు పెట్టుకున్నాం. 2004లో గెలిస్తే 2005, 2006లో తెలంగాణ ఇవ్వలేదు. 15 ఏండ్లు ఏడిపించారు. మోసం చేసే ప్రతయ్నం చేశారు. బీఆర్ఎస్ పార్టీని చీల్చి ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేశారు. ఉద్యమాన్ని మొత్తం ఆగం పట్టించి మరోసారి ద్రోహం చేసే పరిస్థితి చేశారు. 15 ఏండ్లు ఏడిపించి, వందల మందిని పొట్టను పెట్టుకుని తెలంగాణ ఇచ్చారు. పదేండ్ల నుంచి బీఆర్ఎస్ ఏం చేస్తుందో మీరు చూస్తున్నారు. నిజాం సాగర్ నిజాం రాజు కట్టిన ప్రాజెక్టు ఇది. 1934లో మొదలు పెట్టి కట్టారు. బాన్సువాడ, బోధన్, ఆర్మూర్ వరకు నీళ్లు పారి డిచ్‌పల్లి వరకు సస్యశ్యామలంగా ఉండే. తెలంగాణ రాష్ట్రంలో నంబర్ వన్ జిల్లా ఏందంటే లక్ష్మి ఉండే జిల్లా నిజామాబాద్ అని పేరుండే. నిజంగానే లక్ష్మీ దేవి ఉండే. కానీ సమైక్య రాష్ట్రంలో మాయమైంది. నిజాంసాగర్‌ను ఎండబెట్టి.. మీద కట్టిన సింగూరు ప్రాజెక్టును హైదరాబాద్‌కు గంపగుత్తగా మంచి నీళ్ల కోసం ఇచ్చి పంటలు ఎండబెట్టారు. రైతులు బాధపడ్డారు. మీరు ప్రత్యక్షంగా అనుభవించారు. సింగూరు నుంచి నీళ్లు రావాలని నిజామాబాద్ కలెక్టరేట్‌లో ధర్నాలు చేసిన పరిస్థితి చూశామని కేసీఆర్ తెలిపారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత నిజాంసాగర్‌కు పూర్వ వైభవం వచ్చింది. పాత నిజాంసాగర్ ఎట్లుండనే ఇప్పుడు సాగర్ అలా తయారైంది. నిజాం సాగర్ 365 రోజులు నిండే ఉంటది. మీ పంటలకు ఎటువండి డోఖా ఉండదు. దాన్ని కాళేశ్వరం ప్రాజెక్టుకు లింక్ చేసుకున్నాం. సింగూరు నీళ్లను హైదరాబాద్‌కు బంద్ చేసినం. హైదరాబాద్‌కు గోదావరి నుంచి నీళ్లు తెచ్చాం. కాళేశ్వరం జలాలు మల్లన్న సాగర్ జలాలు మీకు వస్తాయి. పాత నిజామాబాద్ ఎలా కళకళలాడిందో మళ్లా అట్లనే ఉంటుంది. 58 ఏండ్ల తర్వాత బీఆర్ఎస్ సాధించిన విజయం ఇది అని కేసీఆర్ తెలిపారు.

# బీజేపీ ప్రభుత్వం వైపే ప్రజల చూపు



(మొదటి పేజీ తరువాయి)
సాగుతున్నారు. రాబోయే 25 ఏళ్లలో అభివృద్ధి చెందిన భారతదేశం అనే ప్రతిజ్ఞతో పాటు, అభివృద్ధి చెందిన ఛత్తీస్‌గఢ్ ప్రతిజ్ఞ కూడా చేస్తారు. అభివృద్ధి చెందిన ఛత్తీస్‌గఢ్-అభివృద్ధి చెందిన భారతదేశం కోసం తన జీవితంలోని రాబోయే 25 సంవత్సరాలను అంకితం చేయాలని యువత లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల యువత బీజేపీ అభివృద్ధి నమూనాతో అనుసంధానం అవుతున్న తీరు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. ఈ విధంగా ఛత్తీస్‌గఢ్ యువత సరికొత్త శక్తితో మార్పు తీసుకొచ్చేందుకు ఓ కొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మహతారీ, మన సోదరీమణులు, కుమార్తెలు కూడా రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు కృషి చేశారు. నేడు, భారతదేశం మహిళా సాధికారత కోసం ప్రయత్నాలు చేస్తున్న తీరు, ఛత్తీస్‌గడ్‌లో కూడా దాని ప్రభావాన్ని చూడవచ్చు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం ఖాయం. ప్రజలు బీజేపీ సుపరిపాలనను విశ్వసిస్తున్నారని, బీజేపీ తన ప్రతీ తీర్మానాన్ని నెరవేర్చడానికి కట్టుబడి ఉంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో త్వరలోనే అధికారంలోకి వచ్చే బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, శ్రేయస్సు కోసం హామీ ఇస్తుందని అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. మరోవైపు మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం గురించి ప్రస్తావిస్తూ.. ‘ ప్రజల నుంచి ఆశీర్వాదం పొందాలనే ప్రయత్నంతో చేసిన మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చాలా ప్రత్యేకమైనది. రాష్ట్రంలోని నలుమూలలకు వెళ్లి అనేక మందిని కలిశాను. బీజేపీపై ప్రజలకు ఉన్న అభిమానం, వారికి ఉన్న విశ్వాసమే మా అతిపెద్ద ఆస్తి. రాష్ట్రంలోని మహిళా శక్తి ఈ ఎన్నికల్లో ముందుకు వచ్చి బీజేపీ జెండాను అందిపుచ్చుకుంది. మహిళా సాధికారతకు బీజేపీ ఎంత ప్రాధాన్యతనిస్తుందో, అదే విధంగా మహిళలు తిరిగి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆశిస్తున్నారు. నేటి కొత్తతరం.. రాబోయే 25 సంవత్సరాల్లో భారతదేశం ఎలా ఉండబోతోందోన్నది కలలు కంటున్నారు. అందుకే యువత భుజం భుజం కలిపి అభివృద్ధి చెందిన భారతదేశ తీర్మానాన్ని అమలులోకి తీసుకురావడానికి ముందుకు సాగుతున్నారు’ అని మోదీ అన్నారు. బీజేపీ మాత్రమే మధ్యప్రదేశ్‌ను 21వ శతాబ్దపు అభివృద్ధి చెందిన మధ్యప్రదేశ్‌గా మార్చగలదని ప్రజలకు అచంచల విశ్వాసం ఉంది. మధ్యప్రదేశ్ ప్రజలు డబుల్ ఇంజిన్ ప్రభుత్వ ప్రయోజనాలను చూస్తున్నారు. దాని అవసరాన్ని కూడా అర్థం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ వంశపారంపర్య రాజకీయాలు, నెగిటివిటీపై మధ్యప్రదేశ్ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నది ఈ ప్రచార ర్యాలీల్లో కనిపిస్తోంది. అభివృద్ధి చెందిన మధ్యప్రదేశ్ కోసం బీజేపీని, అభివృద్ధి చెందిన భారతదేశం కోసం కమలాన్ని ఎన్నుకోవాలని ఓటర్లందరినీ కోరుతున్నాను అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

# మూడోసారి సీఎం అయి కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారు



(మొదటి పేజీ తరువాయి) నగరానికి గ్రీన్ సిటీ అంతర్జాతీయ అవార్డును కూడా సాధించామని గుర్తుచేశారు. ప్రతిపక్షాలకు ఒక అజెండా లేదని మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్ నేతలను అసభ్య పదజాలంలో దూషిస్తున్నారని, అది సభ్యత కాదని మంత్రి హితవుపలికారు. ప్రతిపక్ష నేతలకు ప్రజలు పోలింగ్ బూత్‌లలో బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ బిడ్డ కేసీఆర్‌ను ఓడించడానికి రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలకు రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను కాపీ కొట్టిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి గతంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చని చరిత్ర ఉన్నదని విమర్శించారు. రాష్ట్ర సంపద బాగా పెరిగిందని, అప్పులలో తెలంగాణ రాష్ట్రం కింద నుంచి ఐదో రాష్ట్రంగా ఉన్నదని మంత్రి తెలిపారు. రాష్ట్ర సంపదను ఇంకా పెంచుతామని, ప్రజలకు పంచుతామని మంత్రి చెప్పారు. హైదరాబాద్‌లో మౌలిక వసతులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. కర్ణాటకలో ఇచ్చిన ఐదు హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని మంత్రి ఆరోపించారు. అక్కడ వాళ్లు చెప్పుకుంటున్న 5 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని, కేవలం 2 గంటల కరెంటు మాత్రమే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో ప్రాంతీయ పార్టీలదే హవా కొనసాగుతుందని మంత్రి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 30 శాతం ప్రసవాలు మాత్రమే జరిగేవని, ఇప్పుడు 76 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. మన ఊరు-మన బడి పథకంలో రాష్ట్రంలోని పాఠశాలల రూపురేఖలే మార్చేశామని మంత్రి తెలిపారు. వెయ్యికి పైగా గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.

# మధుయాష్కీ నివాసంలో అర్ధరాత్రి ఐటీ సోదాలు



(మొదటి పేజీ తరువాయి)తెలి సిందే. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుంజుకుంటోందన్న కారణంతోనే అధికార బీఆర్ఎస్.. దాని మిత్ర పార్టీ బీజేపీలు కలిసి కాంగ్రెస్ నేతల ఇళ్లలో ఐటీ దాడులు చేయిస్తున్నారని పొంగులేటి ఆరోపించారు. ఇది మరవకముందే తాజాగా ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ నివాసంలో మంగళవా రం అర్ధరాత్రి సోదాలు చేసేందుకు పోలీసులు వెళ్లారు. డయల్ 100కు ఫిర్యాదు రావడంతో సోదాలు చేసేందుకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఆయన నివాసంలో భారీగా నగదు ఉందని అందుకే తని ఖీ చేయడానికి వచ్చామని పోలీసులు చెబుతుండగా.. వారిని మధుయాష్కీ అడ్డుకున్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారని మధుయాష్కీ పోలీసులను నిలదీశారు. సోదాల పేరుతో భయాందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

# చెన్నూరుకు రూ.కోట్ల డబ్బు తరలిస్తున్నారు



(మొదటి పేజీ తరువాయి)ఫిర్యాదు చేశారు. వివేక్ హైదరాబాద్ నుంచి రామగుండం కు అక్రమంగా డబ్బులు తరలిస్తున్నారని, డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారంటూ బాల్క సుమన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అనంతరం బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సుమన్ వివేక్ పై పలు ఆరోపణలు చేశారు. వివేక్‌పై ఈడీకి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. వివేక్‌కు చెందిన కంపెనీ విజిలెన్స్‌కు రూ. 8 కోట్ల నగదు బదిలీ అయిందని.. వివేక్ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అందరినీ కొనుగోలు చేస్తున్నారంటూ ఆరోపించారు. ఈ నగదు మొత్తం హైదరాబాద్ నుంచి రామగుండం బదిలీ అయిందంటూ తెలిపారు. వివేక్‌కు సంబంధించిన అన్ని సంస్థలు, కంపెనీలపై నిఘా పెట్టాలని తాము ఎన్నికల సంఘాన్ని కోరినట్లు తెలిపారు. తన కుటుంబ సభ్యులకు, పెట్రోల్ బంక్, రైస్ మిల్లులకు, మార్కెట్ వాళ్లకు ఆ డబ్బులను వివేక్ పంపిస్తున్నారంటూ ఆరోపించారు. కరీంనగర్, మంచిర్యాల, మందమర్రి, చెన్నూరులో వ్యాపారులకూ కాంగ్రెస్ అభ్యర్థి డబ్బులు పంపిస్తున్నారని.. వివేక్ కొడుకు, బిడ్డ, అల్లుడు, విశాఖ సంస్థల సిబ్బంది చెన్నూరులో వివేక్ కోసం పని చేస్తున్నారంటూ సుమన్ ఆరోపించారు. చొక్కాలు మార్చినంత సులభంగా ఆయన పార్టీలు మారుస్తున్నారని, అలాంటి వివేక్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ధన రాజకీయాలు చేసే వివేక్ వంటి వారు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని.. ఎన్నికల్లో కోట్ల రూపాయలు వెదజల్లి తనను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. చెన్నూరు అభివృద్ధిపై తాను ఎక్కడైనా చర్చకు సిద్ధమని స్పష్టంచేశారు.


# ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల కల్పన



(మొదటి పేజీ తరువాయి)జిల్లాలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన హాజరై ప్రసంగించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే జిల్లాలోని మాస్టర్ ప్లాన్ (పట్టణ బృహత్ ప్రణాళిక) రద్దు చేసే బాధ్యత ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని రేవంత్ హామీ ఇచ్చారు. : సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కమీషన్లకు కక్కుర్తిపడి ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాలో సాగునీరు ఇచ్చేందుకు ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును కాంగ్రెస్ చేపట్టిందన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే.. ఆదిలాబాద్‌కు సాగునీరు వచ్చేదని పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే.. తక్కువ ఖర్చుతో ప్రాజెక్టు పూర్తయ్యేది కానీ తక్కువ ఖర్చుతో ప్రాజెక్టు కడితే కమీషన్లు రావని కేసీఆర్ భావించారని దుయ్యబట్టారు. రీడిజైన్ పేరుతో ప్రాజెక్టు ఖర్చు రూ.లక్షన్నర కోట్లకు పెంచి భారీగా అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో 25 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయన్న రేవంత్.. పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కట్టించి ఇస్తానని అందమైన కలలు చూపించారని బీఆర్ఎస్?పై విరుచుకుపడ్డారు. ఈ పదేళ్లలో ఎంతమందికి రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందని తెలుపుతూ.. రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కేసీఆర్ ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. ఇవాళ తెలంగాణ మొత్తం ప్రమాదంలో పడింది. ప్రజాస్వామ్యం బతికే పరిస్థితి లేదు. కొందరు దొరల చేతిలో ఆధిపత్యం నడుస్తోంది. ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరు మీద తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన చేవెళ్ల ప్రాజెక్టును.. పేరు మార్చి కాళేశ్వరంగా మేడిగడ్డకు తరలించారు. రూ.38500 కోట్లతో కట్టాల్సిన ప్రాజెక్టును రూ.లక్షా యాభై వేల కోట్ల అంచనాకు పెంచి.. మొత్తం ధనాన్ని దోపిడీ చేశారు. మేడిగడ్డలో కట్టిన బ్యారేజ్ కుంగింది. అన్నారం పగిలిపోయిందని అన్నారు. సొంత జిల్లాలోనే ఇళ్లు నిర్మించని ఇంద్రకరణ్ రెడ్డి.. రాష్ట్రంలో ఇచ్చారంటే నమ్ముతారా అంటూ రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేసిన పార్టీ.. బీఆర్ఎస్ అని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తమ ప్రభుత్వానిదని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని సాగనంపితేనే పేదలకు మళ్లీ మేలు జరుగుతుందని అన్నారు. దొరల పాలనకు, ప్రజల తెలంగాణకు మధ్య పోరాటం జరుగుతోందని రేవంత్ స్పష్టం చేశారు.

# అమెరికాలో వేగంగా విస్తరిస్తున్న కొత్త కరోనా లక్షణాలు ఇవే.!

(మొదటి పేజీ తరువాయి)వేరియంట్ ఎక్కువ డామి నెంట్ వేరియంట్ అని, ఇటీవల నమోదైన కేసుల్లో నాలుగో వంతు కంటే మించి హెచ్‌వీ.1 వేరియం ట్ కేసులేనని గుర్తించారు. అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తాజా గణాంకాల ప్రకారం జూలైలో 0.5 శాతంగా ఉన్న ఈ వేరియంట్ కేసులు సెప్టెంబర్ నాటికి అవి 12.5 శాతానికి పెరిగాయి. దీన్ని ఒమిక్రాన్ గ్రాండ్ చైల్డ్‌గా వాండర్‌బిల్ట్ యూనివర్శిటీ మెడికల్ సెంటర్‌లోని ఇన్ఫెక్షి యస్ డిసీజెస్ ప్రొఫెసర్ డా. విలియం షాఫ్నర్ పేర్కొన్నారు. అలాగే పిలోరా జేఎన్.1 వేరియంట్‌ను ఐస్‌లాండ్, పోర్చుగల్, స్పెయిన్‌తో సహా 12 దేశాలలో కనుగొన్నారు. ఈ వేరియంట్ సోకిన వారిలో గొంతు నొప్పి, జలుబు, దగ్గు, తలనొప్పి, అలసట, కండరాల నొప్పి, చలి లాంటివి కోవిడ్‌లో కీలక లక్షణాలు. అయితే, ఈ కొత్త వేరియంట్ సోకిన వారి నోటిలో కోవిడ్ టంగ్ లక్షణం కనిపిస్తోందని ఆరోగ్య నిపుణుల అభిప్రాయాన్ని ఉటంకిస్తూ టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. దీని ప్రకారం ఒమిక్రాన్ హెచ్‌వీ.1, పిరోలా జాతి జేఎన్.1 వేరియంట్స్ బారిన పడిన వారిలో నాలుక వాపు లేదా మంట ముఖ్య లక్షణంగా ఉంటోంది. కొంతమంది రోగుల నాలుకపై సా ధారణం కంటే తెల్లని మందపాటి పొర ఏర్పడుతోంది. దీంతోపాటు నాలుక బాగా ఎర్రగా మారడం, మంట, రుచి కోల్పోవడం, కొద్దిగా తిమ్మిరి కనిపించాయట. కొన్నిసార్లు నాలుకపై గడ్డలు , అల్సర్లు ఏర్పడినట్టు తాజా రిపోర్టుల ద్వారా తెలుస్తోంది. అయిదే మన శరీరంలోని ఇమ్యూన్ సిస్టం వైరస్‌తో పోరాడుతున్నదానికి సంకేతం కావచ్చని, కొంతమందికి, కొన్ని రోజుల తర్వాత వాపు దానంతట అ దే తగ్గిపోతుందని తెలిపారు. మరికొంతమందికి మందులు వాడాల్సి ఉంటుందన్నారు. ఈ నేప థ్యంలో ఇలాంటి లక్షణాలుంటే వెంటనే వైద్యుణిని సంప్రదించాలని చెప్పారు. వేరియంట్ చాలా త్వరగా వ్యాప్తి చెందుతున్నప్పటికీ, శాస్త్రవేత్తలు హెచ్‌వీ.1 లాంటి వేరియంట్ కొత్త వేరియంట్‌ల గురించి పెద్దగా ఆందోళన చెందడం లేదని ఎన్‌బీసీ న్యూస్ రిపోర్ట్ చేసింది. ఎక్కువ మ్యుటేషన్ అయ్యే వేరియంట్లు తక్కువ హాని కలిగిస్తాయని వీరు పేర్కొన్నారు.



# దిల్లీ-దర్భంగా ఎక్స్‌ప్రెస్ రైలులో భారీ అగ్నిప్రమాదం

## సురక్షితంగా బయటపడ్డ ప్రయాణికులు

**దర్భంగా, నవంబర్ 15 (సమ సమాజం):** దిల్లీ-దర్భంగా ఎక్స్‌ప్రెస్ రైలులో జరిగిన భారీ అగ్నిప్రమాదం నుంచి ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఉత్తర్‌ప్రదేశ్ ఇటావాలో బుధవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.. హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ దిల్లీ నుంచి బిహార్‌లోని దర్భంగాకు వెళ్తోంది. బుధవారం సాయంత్రం సరాయ్ బోపత్ రైల్వే స్టేషన్‌ను దాటుతుండగా ఎస్1 బోగీ నుంచి పొగ రావడాన్ని స్టేషన్ మాస్టర్ గమనించారు. వెంటనే లోకోపైలట్‌కు సమాచారం ఇచ్చి.. రైలును ఆపేశారు. మంటల వ్యాప్తితో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

**Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU***, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA,
**Printed at *Panidhar PUBLICATIONS.*** Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, ***Editor: GOSUKONDA PRUDHVIRAJU***,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in